Registered No. HSE/49.

[Price : Rs.3.00 Paise

RIGHT TO INFORMATION

# ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 27] AMARAVATI, TUESDAY, 1st DECEMBER, 2020.

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 1st December, 2020.

## L. A. BILL No. 27 of 2020.

### A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH FISCAL RESPONSIBILITY AND BUDGET MANAGEMENT ACT, 2005

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventy-first Year of the Republic of India as follows,-

1. (1) This Act may be called the Andhra Pradesh Fiscal Responsibility and Budget Management (Amendment) Act, 2020. — Short tiltle and commencement.

(2) It shall be deemed to have come into force on and from the 30th day of August 2020.

2. In the Andhra Pradesh Fiscal Responsibility and Budget Management Act, 2005, in sub-section (2) of section 9,- — Amendment of section 9.

(i) the following provisos shall be added to clause (a), namely, - — Act No. 34 of 2005.

"Provided that for the financial years from 2015-16 to 2019-20, the Revenue Deficit shall not be more than 2.5 % of GSDP including onetime additional borrowing of Rs. 2,534 crore permitted by Government of India for the year 2019-20.

Provided further that for the financial year ending March 2021, the Revenue Deficit shall be contained within 4.5% of GSDP and reduced progressively thereafter.".

(ii) The following proviso shall be added after existing proviso to clause (b), namely,-

"Provided further that for the financial years from 2015-16 to 2020-21, the Fiscal Deficit shall not be more than 5 % of GSDP, including onetime additional borrowing of Rs. 2,534 crore permitted by Government of India for the year 2019-20 and including 2% of GSDP additional borrowing permitted by Government of India for FY 2020-21 in the wake of Covid-19 pandemic, and sought to be progressively reduced thereafter.".

(iii) after clause (cc), the following clause shall be inserted, namely,-

"(ccc) ensure that for the financial years from 2015-16 to 2020-21, the outstanding total liabilities do not exceed 35 per cent of the estimated GSDP and maintain thereafter, including onetime additional borrowing of Rs. 2,534 crore permitted by Government of India for the year 2019-20 and 2% of GSDP additional borrowing permitted by Government of India for FY 2020-21 in the wake of Covid-19 pandemic.".

Repeal of Ordinance No.9 of 2020

**3.** The Andhra Pradesh Fiscal Responsibility and Budget Management (Amendment) Ordinance, 2020 is hereby repealed.

## STATEMENT OF OBJECTS AND REASONS

The FRBM Act should have been amended in 2015-16 as per the 14th FC recommendations, but the same was not done. The term of the 14th Commission is completed on 31st March 2020.

The bifurcation of the State of Andhra Pradesh has caused structural changes in the State's economy and this has led to the successor State of Andhra Pradesh inheriting huge Revenue Deficit compared to the erstwhile State which was revenue surplus.

During the bifurcation, assets were divided between the Andhra Pradesh and Telangana on location basis, whereas liabilities were apportioned on population basis. Considering that virtually all the major assets are located in and around Hyderabad city, which has since become an integral part of Telangana State, notwithstanding it being the common capital, Andhra Pradesh has forfeited major economic assets, lost several institutions, lost revenue, lost substantial strength in service sector, lost industries, and inherited massive amount of liabilities without having the wherewithal to service them. Thus, the damage inflicted by the bifurcation of the State of Andhra Pradesh has had disastrous impact on economic and financial parameters of the State.

As a result of the disastrous impact of unscientific, unjust and unfair bifurcation, the State of Andhra Pradesh could neither meet the targets fixed in the FRBM Act, nor comply with the recommendations of Finance Commission.

During 2019-20, due to lower realization of tax revenues, the Government of India could not devolve taxes as promised. Further, Government of India had sanctioned Rs.2,534 crore as onetime Special Assistance under Special Permission on account of lower tax revenue collection and shortfall in actual receipt of share of central taxes/tax devolutions, subject to making amendment to FRBM Act. But the aforesaid amendment was not made.

Subsequently, the outbreak of Covid-19, which originated from Wuhan, China has spread rapidly across the world and has pushed the State's economy in doldrums. The unprecedented measures adopted to contain its spread, including lockdown, has had serious impact on the resources of the State Government, causing a substantial reduction in realization of State Own Revenues. In this situation, the State Government is in utmost need of additional funds to fight the pandemic and maintain the standards of service delivery. The State Government requires more fiscal space for allocation to health care, to deal with the pandemic and address that gaps in health sector.

And further, it is also to be noted that the 15th Finance Commission gave its Interim Report and in due course the 15th Finance Commission will recommend the fiscal parameters for the States taking into consideration of States' Financial Position and the COVID-19's impact on State's economy.

In order to support the State Governments in the wake of Covid-19 pandemic, Government of India vide Letter F.No.40(06)/PF-S/2017-18/Vol.V, Dt: 17th May, 2020, has permitted additional borrowing space of 2% of GSDP for the financial year 2020-2021 over and above the normal permissible limits of 3% of GSDP, subject to implementation of specific State Level Reforms & carrying out necessary amendment to the FRBM Act.

Accordingly, it has been decided to amend The Andhra Pradesh Fiscal Responsibility and Budget Management Act, 2005 (Act No.34 of 2005) suitably.

As the Legislature was not then in session, having been prorogued, and it has been decided to give effect to the above decision immediately, the Andhra Pradesh Fiscal Responsibility and Budget Management (Amendment) Ordinance, 2020 (A.P. Ordinance No.9 of 2020) was promulgated by the Governor on the 30th August, 2020.

The Bill seeks to replace the said Ordinance and to give effect to the above decision.

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.**

The Andhra Pradesh Fiscal Responsibility and Budget Management (Amendment) Bill, 2020.after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**B. RAJENDRANATH,**
MINISTER FOR FINANCE
PLANNING & LEGISLATIVE AFFAIRS.

**P. BALAKRISHNAMACHARYULU,**
Secretary to State Legislature.

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

### ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2020, డిసెంబర్ 1వ తేదీన ప్రవేశపెట్టబడినది.

### 2020లోని 27వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ ఆర్థిక బాధ్యత మరియు బడ్జెటు నిర్వహణ చట్టము, 2005ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బై ఒకటవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది,-

సంగ్రహనామము మరియు ప్రారంభము.

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ ఆర్థిక బాధ్యత మరియు బడ్జెటు నిర్వహణ (సవరణ) చట్టము, 2020 అని పేర్కొనవచ్చును.

(2) ఇది, 2020 ఆగష్టు 30వ తేదీన మరియు అప్పటి నుండి అమలులోనికి వచ్చినట్లు భావించబడవలెను.

9వ పరిచ్ఛేదమునకు సవరణ. 2005లో 34వ చట్టము.

2. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక బాధ్యత మరియు బడ్జెటు నిర్వహణ చట్టము, 2005లోని 9వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2)లో,-

(i) ఖండము (ఎ)కు ఈ క్రింది వినాయింపులను చేర్చవలెను, అవేవనగా,-

"అయితే, 2015-16 నుండి 2019-20 వరకు గల ఆర్థిక సంవత్సరములకు రెవెన్యూ లోటు, 2019-20 సంవత్సరమునకు భారత ప్రభుత్వము అనుమతించిన రూ. 2,534 కోట్ల ఏకకాలిక అదనపు రుణంతో సహా జిఎస్‌డిపిలో 2.5 శాతమునకు మించరాదు.

అంతేకాకుండా, 2021 మార్చితో ముగియనున్న ఆర్థిక సంవత్సరమునకు రెవెన్యూ లోటు జిఎస్‌డిపిలో 4.5 శాతానికిలోపు ఉండేటట్లు అదుపు చేయవలెను. అటుపిమ్మట క్రమంగా తగ్గించవలెను.".

(ii) ఖండము (బి)కి ప్రస్తుతమున్న వినాయింపు తరువాత ఈ క్రింది వినాయింపును చేర్చవలెను, అదేదనగా,-

"అంతేకాకుండా, 2015-16 నుండి 2020-21 వరకు గల ఆర్థిక సంవత్సరములకు ఆర్థిక లోటు, 2019-20 సంవత్సరమునకు భారత ప్రభుత్వము అనుమతించిన రూ. 2,534 కోట్ల ఏకకాలిక అదనపు రుణంతో సహా మరియు కోవిడ్-19 మహమ్మారి నేపథ్యంలో 2020-21 ఆర్థిక సంవత్సరమునకు భారత ప్రభుత్వము అనుమతించిన జిఎస్‌డిపిలో 2 శాతము అదనపు రుణంతో సహా, జిఎస్‌డిపిలో 5 శాతమునకు మించి ఉండరాదు, మరియు అటు పిమ్మట క్రమంగా తగ్గించవలెనని కోరడమైనది.".

(iii) ఖండము (సిసి) తరువాత ఈ క్రింది ఖండమును చొప్పించవలెను, అదేదనగా,-

"(సిసిసి) 2015-16 నుండి 2020-21 వరకు గల ఆర్థిక సంవత్సరములకు మొత్తం మిగిలిన అప్పులు, 2019-20 సంవత్సరమునకు భారత ప్రభుత్వము అనుమతించిన రూ. 2,534 కోట్ల ఏకకాలిక అదనపు రుణం మరియు కోవిడ్-19 మహమ్మారి నేపథ్యంలో 2020-21 ఆర్థిక సంవత్సరమునకు భారత ప్రభుత్వము అనుమతించిన జిఎస్‌డిపిలో 2 శాతము అదనపు రుణంతో సహా, అంచనావేసిన జిఎస్‌డిపిలో 35 శాతమునకు మించకుండా ఉండునట్లు మరియు అటుపిమ్మట ఆ విధముగా పాటించునట్లు చూడవలెను.".

2020లోని 9వ అధ్యాదేశము రద్దు.

3. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక బాధ్యత మరియు బడ్జెటు నిర్వహణ (సవరణ) అధ్యాదేశము, 2020 ఇందుమూలముగా రద్దు చేయబడినది.

## ఉద్దేశాలు - కారణాలు

14వ ఆర్థిక సంఘము సిఫారసుల ప్రకారం, 2015-16లోనే ఎఫ్ఆర్‌బిఎమ్ చట్టాన్ని సవరణచేసి ఉండవలసింది, కానీ అట్లు చేయబడలేదు. 2020 మార్చి 31వ తేదీన 14వ కమీషను కాలపరిమితి ముగిసింది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని రెండుగా విభజించడం వలన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో నిర్మాణాత్మక మార్పులు జరిగాయి మరియు ఇది మిగులు రాబడి ఉండిన ఇదివరకటి రాష్ట్రంతో పోల్చినపుడు, తదుపరి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం భారీగా ఆదాయ రాబడిలో లోటుకు దారితీసింది.

విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ మధ్య ఉనికి ప్రాతిపదికగా అస్తులను విభజించడం జరిగింది, కాగా అప్పులను జనాభా ప్రాతిపదికగా పంపకం చేయడం జరిగింది. ఉమ్మడి రాజధానిగా ఉన్నప్పటికీ, తెలంగాణా రాష్ట్రంలో సంఘటిత భాగంగా ఉన్నట్టి హైదరాబాదు నగరంలో మరియు చుట్టుప్రక్కల అన్ని ప్రధాన ఆస్తులు వాస్తవంగా నెలకొని ఉన్నందున ఆంధ్రప్రదేశ్ ప్రధాన ఆర్థిక ఆస్తులను కోల్పోయింది, అనేక సంస్థలను కోల్పోయింది, ఆదాయాన్ని కోల్పోయింది. సేవారంగంలో గణనీయమైన శక్తిని కోల్పోయింది, పరిశ్రమలను కోల్పోయింది మరియు వాటికి సేవలనందించడానికి అవసరమైన డబ్బు లేకుండా భారీగా అప్పుల మొత్తాన్ని వారసత్వంగా పొందింది. ఆ విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన ద్వారా కలిగిన నష్టం, రాష్ట్ర ఆర్థిక మరియు విత్తీయ ప్రమాణాలపై విపత్కరమైన ప్రభావాన్ని చూపింది.

అశాస్త్రీయమైన,అన్యాయమైన మరియు అనుచితమైన విభజన యొక్క విపత్కరమైన ప్రభావం ఫలితంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎఫ్ఆర్‌బిఎం చట్టంలో నిర్ణయించిన లక్ష్యాలను చేరుకోలేకపోయింది మరియు ఆర్థిక సంఘం సిఫారసులను పాటించలేక పోయింది.

2019-20లో పన్ను రాబడులు తక్కువగా వసూలైనందున, భారత ప్రభుత్వం వాగ్దానం చేసినట్లుగా పన్నులను బదలాయించలేక పోయింది. అంతేకాకుండా, భారత ప్రభుత్వం, ఎఫ్ఆర్‌బిఎం చట్టానికి సవరణ చేయుటకు లోబడి, తక్కువ పన్ను ఆదాయ వసూలు కారణంగా మరియు కేంద్ర పన్నులు/పన్ను బదలాయింపుల వాటాలో వాస్తవ రాబడిలో తగ్గుదల ఉన్న కారణంగా ప్రత్యేక అనుమతి క్రింద ఏకకాలిక ప్రత్యేక సహాయంగా రూ. 2,534 కోట్లను మంజూరు చేసింది. అయితే, పైన పేర్కొన్న సవరణ చేయబడలేదు.

దరిమిలా, ఊహాన్, చైనా నుంచి ఉత్పన్నమయిన కోవిడ్-19 విస్ఫోటనం సత్వరం ప్రపంచమంతటా వ్యాపించింది మరియు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ఒక నిరాశ స్థితిలోనికి నెట్టివేసింది. లాక్‌డౌన్‌తో సహా దాని వ్యాప్తిని కట్టడి చేయడానికి తీసుకున్న అపూర్వమైన చర్యలు, రాష్ట్ర ప్రభుత్వ వనరులపై తీవ్ర ప్రభావాన్ని చూపించాయి. రాష్ట్ర సొంత రాబడుల వసూళ్ళలో గణనీయమైన తగ్గుదల సంభవించింది. ఈ పరిస్థితిలో మహమ్మారితో పోరాడటానికి మరియు సేవ పంపిణీ ప్రమాణాలను నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వానికి అదనపు నిధులు అత్యంత అవసరమై ఉన్నాయి. ఆరోగ్య సంరక్షణకు, మహమ్మారితో పోరాడటానికి మరియు ఆరోగ్య రంగంలో లోటుపాట్లను పరిష్కరించడానికి కేటాయించడానికిగాను రాష్ట్ర ప్రభుత్వానికి మరింత ఆర్థిక అవకాశం కావలసి ఉంది.

అంతేకాకుండా, 15వ ఆర్థిక సంఘం తన మధ్యంతర నివేదికను సమర్పించడం జరిగిందని కూడా గమనించవలసి ఉంది. రాష్ట్రాల ఆర్థిక పరిస్థితిని మరియు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై కోవిడ్-19 ప్రభావాన్ని పరిగణనలోనికి తీసుకుంటూ, క్రమేణా 15వ ఆర్థిక సంఘం రాష్ట్రాలకు విత్తీయ ప్రమాణాలను సిఫారసు చేస్తుంది.

కోవిడ్-19 మహమ్మారి నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వాలకు సహాయాన్ని అందించడానికి గాను భారత ప్రభుత్వం, నిర్దిష్ట రాష్ట్ర స్థాయి సంస్కరణలను అమలుచేయుటకు మరియు ఎఫ్ఆర్‌బిఎం చట్టానికి అవసరమైన సవరణను చేయడానికి లోబడి జీఎస్‌డిపిలో సాధారణంగా అనుమతించదగిన 3 శాతం పరిమితులకు పైబడి 2020-21 ఆర్థిక సంవత్సరానికి జీఎస్‌డిపిలో 2 శాతం అదనంగా రుణం తీసుకునే అవకాశాన్ని 2020, మే 17వ తేదీగల లేఖ ఎఫ్‌నెం. 40(06)/పిఎఫ్-ఎస్/2017-18/Vol.V ద్వారా అనుమతినిచ్చింది.

ఆ ప్రకారంగా ఆంధ్రప్రదేశ్ ఆర్థిక బాధ్యత మరియు బడ్జెట్ నిర్వహణ చట్టము, 2005 (2005లో 34వ చట్టము)ను తగిన విధముగా సవరణ చేయాలని నిర్ణయించడం జరిగింది.

శాసనమండలి నిరవధికంగా వాయిదాపడి అపుడు సమావేశములో లేనందునను మరియు పై నిర్ణయాన్ని వెంటనే అమలుపరచవలెనని భావించినందుననూ, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక బాధ్యత మరియు బడ్జెట్ నిర్వహణ (సవరణ) అధ్యాదేశము, 2020 (2020లోని 9వ ఆంధ్రప్రదేశ్ అధ్యాదేశము)ను గవర్నరు 2020, ఆగస్టు 30వ తేదీన జారీచేశారు.

ఈ బిల్లు, సదరు అధ్యాదేశము స్థానే మరియు పై నిర్ణయాన్ని అమలుపరచుటకు ఉద్దేశిస్తుంది.

బుగ్గన రాజేంద్రనాథ్
ఆర్థిక, ప్రణాళిక మరియు
శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ ఆర్థిక బాధ్యత మరియు బడ్జెటు నిర్వహణ (సవరణ) బిల్లు, 2020ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

**బుగ్గన రాజేంద్రనాథ్**
ఆర్థిక, ప్రణాళిక మరియు
శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి.

**పి. బాలకృష్ణమాచార్యులు,**
రాష్ట్ర శాసనమండలి కార్యదర్శి.

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.